నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం మార్చి 28, 2024 www.navatelangana.com

నాణ్యమైన సేవలందించాలి



నవతెలంగాణ-నకిరేకల్

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ డి ఫ్యాషన్ షాప్ ను, తిప్పర్తి రోడ్డులో నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ షాప్ ను ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో వినాయక మీసేవ కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీసభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు కాంగ్రెస్ అధ్యక్షులు పరశురామ్ , మాజీ సర్పంచ్ యాదయ్య , సీనియర్ నాయకులు జక్క మురళి సురుగు కుమార్ గౌడ్ చిలుకూరి మల్లేష్ మిడిదొడ్డి రాజు కన్నబోయిన లక్ష్మయ్య ,గిన్నెల శివప్రసాద్ చారి , వార్డు సభ్యులు కాటమయ్య గౌడ్ స్వామి గౌడ్ ,మీసేవ నిర్వాహకులు షేక్ జాంగిర్ , అంతటి నాగరాజు పాల్గొన్నారు .



నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- మౌలిక సదుపాయాలు కల్పించాలి
- పక్క రాష్ట్రాల ధాన్యం కొంటే చర్యలు
- అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ అధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా కొనుగోలు చేయాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మధ్య దళారుల ప్రమేయం ఉండరాదన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అక్కడ నిరంతరం తనిఖీలు ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు ఒకవేళ బయటి రాష్ట్రం నుండి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే స్థానిక తహసిల్దార్ ,ఆర్డీవోలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి రూ. 2203 రూపాయల మద్దతు ధరను, సాధారణ రకానికి రూ. 2183 మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, డీసీఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా తూనికలు కొలతలు అధికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

సుక్కమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మాజీ సర్పంచ్ కొండ నాగయ్య సతీమణి కొండ సుక్కమ్మ ప్రథమ సంవత్సరికం సందర్భంగా స్థానిక కేఆర్ఎల్ ఫంక్షన్ హాల్ లో ఆమె చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సుక్కమ్మ కుమారులు కొండ జానయ్య, కొండ శ్రీను, కొండ మట్టయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాటక సాహిత్యం పై ...
కావాల్సినంత పరిశోధన జరగలేదు

- సాహిత్యాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరముంది
- ప్రముఖ కవి డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నాటక సాహిత్యం పైన కావాల్సినంత పరిశోధన జరగలేదని, సదస్సులు నాటక సాహిత్యం పట్ల ఆసక్తిని పెంపొందింపజేయడమే కాకుండా విద్యార్థులను పరిశోధకులుగా సాహిత్య అభిమానులుగా తీసిద్దేటట్లు చేస్తాయని ప్రముఖ కవి, సాహిత్య పరిశోధకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు నాటకం- సాహిత్య సమాలోచన అను అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో జరిగిన సదస్సు ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ నాటక సాహిత్యాన్ని గురించి తెలియజేస్తూ ఎంతోమంది నాటకా రచయితల రచనలు నేటి సాహితీ లోకానికి అందడం లేదని అలాంటివారి సాహిత్యాన్ని వెలికితీసి భావితరాలకు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం జాతీయ ఉత్తమ సినీ విమర్శక పురస్కార గ్రహీత డాక్టర్ ఎం. పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ తెలుగు నాటక రంగం ఆరంభ వికాసాలను గురించి సమగ్రంగా తన ఉపన్యాసం ద్వారా తెలియజేశారు. నాటక రచయితతో పాటు నటులు, నాటక ప్రయోక్త అందరూ తమ తమ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఆ నాటకం జనరంజకమవుతుందని, పది కాలాలపాటు నిలుస్తుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ మాట్లాడుతూ నాటక రంగం మనోరంజకమైనదని ఇవాళ సినిమా ప్రభావం వల్ల నాటక రంగ సంస్థలు కనుమరుగైపోతున్నాయని అలాంటి సంస్థల్ని, నటుల్ని ఆదరించాల్సిన అవసరం నేటి ప్రభుత్వం పైన ఉందని అన్నారు. సాహిత్యాన్ని నేటి విద్యార్థులు ఎక్కువ అధ్యయనం చేస్తూ మంచి పరిశోధకులుగా రాణించాలని అన్నారు. ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య కరిమిళ్ళ లావణ్య, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎన్. లవేందర్ రెడ్డి, డాక్టర్ వెల్దండి శ్రీధర్, జి. గోవర్ధనగిరి, డాక్టర్ టి. సైదులు, ఎస్. ప్రభాకర్, ఎం. లింగస్వామి, బి. రమ్య, డి. అంజయ్య గ్రంథపాలకులు డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్, సుమారు 20 మంది వివిధ కళాశాల నుండి విచ్చేసిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు.

యువత స్వశక్తితో ఎదగాలి



నవతెలంగాణ-చింతపల్లి

యువత స్వశక్తితో ఎదగాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కురుమేడ్ ఎక్స్‌రోడ్‌లో శ్రీముత్యాలమ్మ తల్లి రియల్‌ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. యువత నిరుద్యోగులుగా ఉండకుండా ఎవరిపై ఆధారపడి జీవించకుండా తమ స్వశక్తితో పైకి ఎదగాలని, ఎలాంటి పెట్టుబడి పెట్టకుండా మాటే పెట్టుబడి సాయంగా ఇరువర్గాలని ఒప్పించి చేయడమే రియల్ ఎస్టేట్ వ్యాపారమన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రతి ఒక్కరూ ఎలాంటి మోసపూరితమైనటువంట చేయకుండా తమ స్వశక్తితో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, రాటకొండ నరేంద్ర ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ,కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్ ,గౌనిజంగయ్య, బుర్రి వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి పొగాకు సోమప్ప, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, గౌడ కల్లుగీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, గౌడ కల్లు గీత కార్మికుల సంఘం నాయకులు గౌని రవి గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు గౌస్ పాషా, కుర్మేటి శ్రీను,కుర్మేటి రామకృష్ణ , శ్రీ ముత్యాలమ్మ తల్లి రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రొప్రైటర్స్ మాజీ వార్డ్ సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం. శేఖర్ గౌడ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ



నవతెలంగాణ-నకిరేకల్

గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గతేడాది వర్షాలు సరిగా పడక ప్రాజెక్టుల్లో నీరు లేక చెరువులు, కుంటలు ఎండిపోయి గ్రామాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి సమస్యలు ఎదురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైతే స్థానిక రైతుల బోర్ల నుండి నీటిని తీసుకుని తక్షణమే అవసరం ఉన్న చోట నూతన పైపులు ఏర్పాటు చేసి గ్రామాల్లో నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఎ.చంద్రశేఖర్ , ఎంపీవో ఎండి.ఫర్వేజ్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- టూ టౌన్ సీఐ నాగార్జున



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని టూ టౌన్ సీఐ నాగార్జున హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని నేతాజీ కూరగాయల మార్కెట్లో కిరాణా షాప్ వీధుల్లో వినియోగదారులకు ఇబ్బందులు దుకాణాలు రోడ్లపైకి రాకుండా వెనక్కి జరిపారు. ప్రజలకు ఇబ్బందులు జరగకుండా షాప్ యజమానులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. షాప్ యజమానులకు సంబంధించిన వాహనాలు పాత మార్కెట్లో పార్కింగ్ స్థలం కేటాయించినట్లు తెలిపారు. మంగళవారం సాగర్ రోడ్డు వెంట తోపుడు బండ్లను పక్కకు జరిపి టాపిక్ అంతరాయం కాకుండా చూసామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణయ్య, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా ఉద్యమాలను బలపరచండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో ప్రజా హక్కుల కోసం జరిగే ప్రజా పోరాటాలను బలపరచాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజా హక్కుల కోసం జరిగే ప్రజా ఉద్యమాల వల్లనే అందరికీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాటిలో ప్రజానీకం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ప్రజలను ప్రజా ఉద్యమాలలో భాగస్వాములు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలన్నిటిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, సిఐటియు జిల్లా నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, గిరిజన సంఘం జిల్లా నాయకులు వినోద్ నాయక్, డివైఎఫ్ ఐ నాయకులు మోహన్ నాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

- డీఎస్పీ శివరాం రెడ్డి

నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఫ్లాగ్ మార్చ్‌ను స్థానిక చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా ఐటీబీపీ కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటయ్య, చండూరు ఎస్సై సురేష్, కనగల్ ఎస్సై రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సు కలిగిన ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేయాలి

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల కోడ్ విడుదలైన నేపథ్యంలో జిల్లా పరిధిలోని మొత్తం 136 ఆయుధాలకు లైసెన్స్‌లు కలిగి ఉన్నాయని వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా పోలీసు కార్యాలయంలో డిపాజిట్ చేయాలని ఎస్పీ చందనా దీప్తి బుధవారం ఆదేశాలు జారీచేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం.. లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.

జంజరాల యాదయ్య సేవలు మరువలేనివి

- నన్నూరి వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పజ్జురు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ జంజరాల యాదయ్య సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో జంజరాల యాదయ్య ఆరోవ వర్ధంతి సందర్భంగా యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదయ్య తన చివరి శ్వాస వరకు పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటం చేశారని, తను పేద ప్రజల కోసం భూ పోరాటాలు, భూ పంపిణీ చేశారని తెలిపారు. పజ్జూరు సర్పంచిగా ఎంపీటీసీగా సేవలందించారని గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పడారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తము ఎప్పుడు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీనియర్ నాయకులు బీరెడ్డి సీతారాం రెడ్డి, నల్లగొండ మండల కార్యదర్శి సైదులు, మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, జంజరాల లెనిన్, శరత్ పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



నవతెలంగాన-చిట్యాలటౌన్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష ఫీజును తగించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టెట్ పరీక్ష ఫీజు రుసుం రూ.300 నుండి 400 వరకు ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.1000 నిర్ణయించిందన్నారు. రెండు పేపర్లకు రూ.2వేల అవుతుందని ఇది నిరుద్యోగ యువత కు బారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఉన్న రుసుమును అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్, నాయకులు అవిశెట్టి కిరణ్, బూర్గు గోపికృష్ణ, ఆడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ పెంచాలని పెట్రోల్ బంక్ డీలర్ల నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

పెట్రోల్ బంక్ డీలర్లకు ఏడేళ్లుగా కమీషన్ పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ జిల్లా పెట్రోల్ బంక్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి విజయకుమార్ మాట్లాడుతూ పెరిగిన ఖర్చులతో డీలర్లకు బంకుల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా కమీషన్ పెంచాల్సిన అవసరముందన్నారు. హెచ్‌పీసిఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రమాద శ్రీనివాస్ మాట్లాడుతూ పెరిగిన ధరలతో బంకు నిర్వాహకులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కమీషన్ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దైద రవీందర్ ,హరిప్రసాద్, శ్రీనివాస్ నాయక్, శ్రీను, శ్రీరామ్ ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఏడేండ్లుగా పెట్రోల్ డీలర్ కమిషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణకేంద్రంలో నిరసన తెలిపారు. అంతకుముందు పలు డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెట్రోల్ బంక్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దైద రవీందర్ తో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

బైకును ఢీ కొట్టిన కారు

- ఒకరు మృతి, మరొకరికి గాయాలు



నవతెలంగాణ-పెద్దవూర

కారు బైకును ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలైన ఘటన బుధవారం మండలకేంద్రంలో విశ్వనాథ కాటన్ మిల్లు సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన గోపి,మధు బోయగూడెం నుండి కొండమల్లేపల్లి వైపు మోటార్ సైకిల్ పై వెళ్తున్నారు. మండలం కేంద్రంలోని గల కాటన్ మిల్లు వద్దకు రాగానే అదే సమయంలో హైదరాబాద్ వైపు నుండి వేగంగా వస్తున్న కారు బైకును ఢీ కొట్టింది. ఈ ఘటనలో గోపి, మధు లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని నాగార్జున సాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమిచండంతో గోపి (22) చికిత్స పొందుతూ మృతిచెందాడు. మధును మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. కారు డ్రైవర్ పేరు అవుతు కోటి రెడ్డి, హైదరాబాద్ చెందిన వ్యక్తిగా తెలిసిందని ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందలేదని తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి తెల్లవారుజామున నడుచుకుంటూ హైదరాబాదు రూట్ వైపు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడ మృతి చెందాడు.హైవే కావడం చీకటి ఉండడంతో వాహనాలు తొక్కడంతో మృతదేహం నుజ్జునుజ్జై గుర్తుపట్టలేని స్థితిలో మారింది.ఈ విషయంపై కోదాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా ఇటువంటి ఫిర్యాదు అందలేదు.అతను భిక్షాటన చేసే వ్యక్తి లేక మానసిక స్థితి బాగాలేక నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్

నవతెలంగాణ-కోదాడరూరల్



అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచితంగా ఇస్తున్న ఆస్క్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ కోరారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆస్క్ ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు.ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్,టీఎస్ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్వామిదాస్, ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటేశ్వర్లు, గంధంబుచ్చారావు, శౌరి వెంకటరత్నం, శ్రీనివాస్, మీసాల వెంకటరమణ, చెకూరు రమేష్ ,భాను ప్రసాద్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మండలపరిధిలోని చిమిర్యాల ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, నల్లబండగూడెం ఎంపీటీసీ యరమాల క్రాంతికుమార్ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో బుధవారం చేరారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండలఅధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎంపీటీసీలు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సారథ్యంలో రాబోవు ఎంపీ ఎన్నికలలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఎంపీపీ ఎన్నికలో ఈ ఇద్దరు ఎంపీటీసీలు కీలకంగా వ్యవహరించారు.మంగళవారం పలు వార్తా కథనాలు ఎంపీటీసీలపై రావడంతో హుటాహుటిన కాంగ్రెస్ నాయకులు వారిని పార్టీలో చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెలరాణి, జెడ్పీటీసీ మందలపుకృష్ణకుమారి శేషు, వైస్ఎంపీపీ లిక్కి గురవమ్మ, పాండురంగారావు, సీనియర్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ బానోతు అంబేద్కర్, అమరనేని వెంకటేశ్వరరావు, కొత్త గురవయ్య, వెంకటాచారి, నెల్లూరు అప్పారావు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలబడిన రంగారెడ్డి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని మంగాపురంలో గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకుడు నలబోలు రంగారెడ్డి నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.నలబోలు రంగారెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం మృతుని కుటుంబసభ్యులను జూలకంటిరంగారెడ్డి పరామర్శించారు.చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలబోలు రంగారెడ్డి తండ్రి లచ్చిరెడ్డి ఉమ్మడి కీతవారిగూడెం గ్రామపంచాయతీకి పార్టీ తరఫున సేవలందించారన్నారు. దాంతోపాటు పాటు రాయినిగూడెం, గోపాలపురం, బేతవోలు, సిర్పూర్ గ్రామాల్లో దళాలను ఏర్పాటు చేసి పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి తుది వరకు పనిచేశారన్నారు. తాత్కాలికంగా కొంతకాలం పార్టీకి దూరమైనప్పటికీ తన తండ్రి లచ్చిరెడ్డి బాటలోనే రంగారెడ్డి పయనం తనతో పాటు తన కుటుంబం కూడా కమ్యూనిజం వైపే ప్రయాణిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్,మాజీ సర్పంచ్ రాచమల్లరామస్వామి, దోసపాటిభిక్షం,ఎరబోలువెంకటరెడ్డి,గంధ శేఖర్,సామల రాంరెడ్డి,బాలకృష్ణ మోహన్‌రావు తదిరులు పాల్గొన్నారు.

రెండు నియోజకవర్గాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా పరిశీలించారు.. బుధవారం సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల గ్రా., జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎస్ నెంబర్ 202,203 కలెక్టర్ పరిశీలించారు.చివ్వెంల పరిధిలో గల 47 పోలింగ్ స్టేషన్ వివరాలను ఎఎంఎఫ్, బీఎంఎఫ్ ల గురించి తహసీల్దార్ కృష్ణయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో పనులు జరిగిన తర్వాత కొన్నిచోట్ల కంకర, రాళ్లు అలాగే వదిలి వేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి పని పూర్తయిన వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలోని మోతే మండలం నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పిఎస్ నెంబర్ 37 ,38 కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్‌స్టేషన్ వద్ద ర్యాంపు నిర్మాణం తప్పక ఉండాలని కనీస వసతులు ఏర్పాట్లు తహసీల్దార్లు పరిశీలించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మోతే తహసీల్దార్ కె.సంఘమిత్ర, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవోలు హరిసింగ్, గోపి, డీఈ పాండు, ఏఈలు మౌనిక, మణికంఠ, జనార్ధన్,ఆర్ఐ అజయ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





ఏప్రిల్ 9 నుండి 17 వరకు శ్రీరామనవమి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 17 వరకు నిర్వహించే శ్రీ సీతారామసహిత కల్యాణ వసంత నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రారంభసూచికగా బుధవారం స్థానిక బొడ్రాయి బజార్‌లోగల శ్రీ వేదాంత భజనమందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో మహిళలచే పసుపు కొట్టించే కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ రాచర్ల వెంకటేశ్వరరావు, మందిర ప్రధానకార్యదర్శి నకరికంటి రాజశేఖర్,కోశాధికారి సోమఅశోక్,కమిటీ సభ్యులు వీరవెల్లిరామమూర్తి, పాల్వాయిరవీందర్, సోమసుమన్, శీలాశంకర్,యామ శ్రీనివాసులు,రాచర్ల ప్రేమలత,నకిరేకంటిహైమావతి,సోమశోభ, కొత్తూరుస్వాతి, దేవాలయ అర్చకులు ధరూరిసింగరాచార్యులు, రాఘవాచార్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉప్పల లలిత,భక్తులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని ఆర్‌వీఎస్ కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ నాయకులు పల్లపు భిక్షం కూతురు పెళ్లికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై నూతన వధూవరులను అక్షింతలేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరిజనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్, పట్టణఅధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు రాపాక సోమేష్, ఫత్తేపురం సుధాకర్ పాల్గొన్నారు.



వైస్ఎంపీపీగా లిక్కి గురవమ్మ

నవతెలంగాణ-కోదాడరూరల్

వైస్ఎంపీపీగా లిక్కి గురవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆర్ఓ, ఆర్‌డీఓ సూర్యనారాయణ తెలిపారు. బుధవారం మండలపరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో వైస్ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికకు 9 మంది ఎంపీటీసీలకు అరుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు.వైస్ఎంపీపీగా ఎన్నికైన లిక్కి గురవమ్మకు నియమాక పత్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణ అందించారు. అనంతరం తోటి ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు శాలువాలు, బొకేలతో అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎంపీటీసీలు క్రాంతికుమార్, హిమబిందు సుమన్‌రెడ్డి, సౌజన్య బాలకృష్ణ, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, అమర్నేని వెంకటేశ్వరరావు, ఈర్లసీతారాంరెడ్డి, వెంకటాచారి, ఎంపీడీవో రామచంద్రరావు పాల్గొన్నారు.

విపత్తుల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే విపత్తులను ఎదుర్కొనేందుకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ బీఎస్.లత అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర విపత్తుల సంస్థ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.విపత్తుల సమయాల్లో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఈనెలాఖరులోగా జిల్లా ముఖ్యప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు యస్.పి నాగేశ్వర రావు, జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు రాష్ట్ర విపత్తుల మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ నాటక దినోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టౌన్‌హాలు నందు ప్రపంచాన్ని నాటకరంగం దినోత్సవ కార్యక్రమం ఆదర్శ కళనాట్యమండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాటక రంగ కళాకారులు మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి నాటక రంగం నటులు చేసిన కృషి మరువలేనిదన్నారు. అదేవిధంగా సమాజంలో జరుగుతున్న వివిధ విషయాలపై ప్రజలలో అవగాహన పెంపొందించడానికి నాటకరంగం కళాకారులు నేరుగా ప్రదర్శనలు ఇచ్చి వారిలో అవగాహన పెంపొందిస్తారన్నారు.నాటకరంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాటకరంగం కళాకారుల సంఘంప్రధాన కార్యదర్శి ఆర్.రామారావు, సహాయకార్యదర్శి భద్రాచలం, అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు రాముడుగౌడ్, కోశాధికారి ఎస్‌కే.జాన్‌సైదా, అన్నమ్మ, గుర్వయ్య, చెన్నకేశవులు, జి.శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలనియమావళి అమలులో ప్రజలు, మీడియా సహకరించాలి

- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దు
- అన్ని శాఖల అధికారులతో సమన్వయం
- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



మే నెలలో నిర్వహించనున్నలో పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలుకు ప్రజలు, మీడియా సహకరించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గూర్చి బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకుగాను పోలీస్‌శాఖ సిద్ధంగా ఉన్నదని చెప్పారు. ఇతర శాఖలతోని కలుపుకొని సమన్వయంతో ముందుకు పోతున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రూ.2 కోట్ల విలువగల నగదు, బంగారం, వెండి సీజ్ చేశామని, అన్ని రకాలుగా అనుమతులు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.అంతేగాకుండా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి అమలులో తీసుకోవాల్సిన విషయాలపై చర్చించామన్నారు.చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్‌టీ,ఎస్ఎస్‌టీ టీములు నిరంతరం నిఘా పెట్టాయని వెల్లడించారు. తప్పుడు సమాచారాన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో సోషల్ మీడియాలో, వాట్సాప్ లలో ప్రచారం, ప్రసారం చేయవద్దని కోరారు. పాత సమాచారాన్ని కొత్తదిగా చూపిస్తూ వ్యక్తులను, వ్యవస్థలను కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియాలో పోస్టులకు గ్రూపు అడ్మిన్ లు జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. వాట్సాప్‌లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్ లను కూడా బాధ్యులను చేస్తామని చెప్పారు.నిరంతరం మీడియా, సోషల్ మీడియా లపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధ్యక్షతన మీడియా సెంటర్ కూడా నిర్వహిస్తున్నామని ఫెయిడ్ ఆర్టికల్స్‌పై కూడా నిఘా పెట్టడం పెట్టామన్నారు. ఏదైనా సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురణ, ప్రసారం చేయాల్సిన సందర్భం ఉంటే అందుకు కావాల్సిన విషయాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కూడా తీసుకుంటే బాగుంటుందని ఎస్పి సూచించారు. అంతేగాని తప్పుడు సమాచారాన్ని తొందరపడి రిలీజ్ చేసి ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎస్పీ సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు,ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ రవి, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,ఆర్ఐలు,ఆర్ఎస్సైలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో ఇండ్లు దగ్ధం

- సుమారుగా రూ.4లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇండ్లు దగ్ధం కాగా సుమారుగా రూ.4 లక్షల విలువైన ఇంట్లోని వస్తువులు ఖాళీ బూడిదైన సంఘటన మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.బాధితుడు గోళ్ళ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహేందర్ పింఛన్ కోసమని పోస్టాఫీస్‌కు వెళ్లగా మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా ఒక్కసారి ఇంట్లో విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడ చేరుకొని మంటలను ఆర్పి వేశారు.అప్పటివరకు మంటలనుఆర్పేందుకు స్థానికులు కొంత ప్రయత్నం చేశారు.ఇంట్లో ఉన్న గ్యాస్‌ను బయటకి తీసివేయడంతో కొంతఊపిరి పీల్చుకున్నారు. సుమారుగా రూ.4లక్షల వరకు ఆస్తి నష్టం. మంటలు ఇంటిపక్కకు రాకుండా అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు.బాధితులకు ఆర్థికసాయం అందజేయాలని కోరుతున్నారు.

సహకార బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని మేళ్లచెర్వు సహకార బ్యాంక్ మేనేజర్ సంగటి సతీష్ కోరారు.బుధవారం రేవూరు, రామాపురం, దొండపాడు, చింతలపాలెం గ్రామాలలో సహకార బ్యాంకు మేళ్లచెర్వు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలతో పాటు గోల్డ్‌లోన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లాకర్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు.అదేవిధంగా బిజినెస్‌లోన్స్, రైతు పిల్లలు విదేశాలలో విద్యనభ్యసించేందుకు రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.సహకారబ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేళ్లచెర్వు మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ అబ్దుల్‌రఫీ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





నీటికొరత లేకుండా చూడాలి

- జెడ్పీ సీఈఓ అప్పారావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాల్లో నీటికొరత లేకుండా చూడాలని జెడ్పీ సీఈవో అప్పారావు అన్నారు.మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ గ్రామాలలో బుధవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా తాగునీటి సమస్యను గురించి సంబంధిత కార్యదర్శులను, ప్రత్యేక అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి కొరకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మండల ప్రత్యేక అధికారి పి.రాములు అనంతారం, పొట్లపాడు, అన్నారం బిడ్జి గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశించారు.వీరి వెంట ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఆయా గ్రామ కార్యదర్శులు ఉన్నారు.



పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బుదవారం సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జాయింట్ కలెక్టర్ లతకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్టులోని నీరు సరైన సమయంలో కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు అందించకపోవడం వల్ల పంటలు ఎండిపోయి, రైతులు ఇబ్బందుల పాలవుతున్నారనీ అన్నారు.పంటల కోసం చేసిన అప్పులు తీరక రైతులు అనేక అవస్థలు పడుతు, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి వాజిద్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో అమూల్య ప్రతిభ

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన చాట్లపల్లి అమూల్య ఎంబీబీఎస్‌లో ప్రవేశ పరీక్షలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై అందరి ప్రశంసలు పొందింది. బుధవారం ఈ సందర్భంగా పలువురు ఆమెను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్దు సునీతల కుమార్తె చాట్లపల్లి అమూల్య. రాజపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10వ, తరగతి చదివి అనంతరం బోడుప్పల్‌లోని ఎస్సార్ కళాశాలలో ఇంటర్ విద్యాభ్యాసం చేశారు. ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 600 అత్యుత్తమ ర్యాంకు సాధించి ఉచిత సీటును దక్కించుకున్నారు. లక్ష్మీ కటాక్షం లేకున్నా సరస్వతీ కటాక్షం పొందవచ్చునని అమూల్య నిరూపించింది. అమూల్యను పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ పీజీ చదువు పూర్తి చేసి పేదలకు సేవనందించే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తల్లిదండ్రులకు ప్రత్యేక గుర్తింపు తెస్తానని ఆమె అన్నారు.

చేనేత కార్మికులకు సభ్యత్వం కల్పించి ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-భువనగిరి

అర్హత కలిగిన చేనేత కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలని, అనంతరం ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కుమార్‌కు బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమ్మర్తపు మురళి, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ చేనేత సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత చేనేత జౌళి శాఖ కమిషనర్‌ని సమస్యలను వివరించారు. దీంతో రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు వాటిలో అర్హత గల చేనేత కార్మికులకు సభ్యత్వాలు ఇచ్చిన పిదప ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు.

సాయుధ పోరాటం సువర్ణాక్షరాలతో లిఖించబడింది

- దుంపల మల్లారెడ్డి 18 వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలుపించాలని పిలుపు





నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ప్రపంచ విప్లవాల్లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సువర్ణ అక్షరాలతో లికించబడిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మంగళవారం రాత్రి యాదగిరిగుట్ట మండలం కాచారంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి దుంపల మల్లారెడ్డి 18వ వర్ధంతి బహిరంగ సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్.వీరయ్య, చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దళ నాయకుడిగా దుంపల మల్లారెడ్డి ఆలేరు బోనగిరి ప్రాంతంలో వన్నెతెచ్చిన ఆదర్శ జీవితాన్ని గడిపినాడని అన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి హిందూ ముస్లింల తగాదాలుగా చిత్రీకరిస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. దీని ద్వారా కుల మత ప్రాంతా విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దీనికి అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఇప్పటికే సి ఏ ఏ పౌరసత్వ రద్దు జ్యోతిష్య శాస్త్రం, విద్యా కాషాయీకరణ, ఈడి, సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, లొంగదీసుకోవడం, మేధావులను జైల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందని అన్నారు. బీజేపీ గత ఎన్నికలలో రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పిందని అన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో 1600 కోట్ల రూపాయల్లో 800 కోట్ల రూపాయలు బీజేపీకి చేరాయని అన్నారు. ఈ ఎలక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమని సీపీఐ(ఎం) పోరాడిందని సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చింది అన్నారు. విద్యారంగానికి కేవలం 0.4శాతం మాత్రమే నిధులు కేటాయించాలని విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేసిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను గెలిపించాలి అన్నారు. నిరంతరం పేదల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించండి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి గా బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజ్, కల్లూరు మల్లేష్, ఆనగంటి వెంకటేష్, గడ్డం వెంకటేష్, నూకల భాస్కర్ రెడ్డి, వంటేరు పెంటారెడ్డి, నేలపట్ల శంకర్, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, దుంపల రాంరెడ్డి, కానుగంటి లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, జనశక్తి నాయకులు ఇప్ప రామకృష్ణ, న్యూ డెమోక్రసీ నాయకులు బెజడి కుమార్, సిపిఎస్ఐ నాయకులు సుంచు దేవయ్య, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, ప్రజానాట్యమండలి నాయకులు యార్లపల్లి ముత్యాలు, శివ, కాలే స్వామి, బబ్బురి శ్రీను, ఎస్.కె లతీఫ్, ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కూరెళ్లను సన్మానించిన ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రముఖ సాహితీవేత్త, దాశరథి పురస్కార గ్రహీత, కూరెళ్ల విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఆయనను బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో సీపీఐ(ఎం)భువనగిరి లోక్‌సభ అభ్యర్థి ఎండి జహంగీర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కూరెళ్ళ విఠలాచార్య లోక్ సభ బరిలో నిలిచిన జహంగీర్‌ను సత్కరించి ఆశీర్వదించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించే కమ్యూనిస్టు పార్టీ తరపున భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా ఎన్నికల బరిలో తన శిష్యుడు జహంగీర్ నిలబడడం స్వాగతిస్తున్నానని, చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం ఉందని, ఆయన విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నానని ఈ సందర్భంగా కూరెళ్ళ విఠలాచార్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహ చారి, గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్ తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో వివిధ మండల స్థాయిల్లో దీర్ఘకాలంగా నిలిచిపోయిన ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని శక్తి మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు దళిత ఐక్యవేదిక నాయకులు కర్తాల శ్రీనివాస్ జిల్లా జాయింట్ కలెక్టర్ బెన్ షాలోమ్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. సుమారు సంవత్సర కాలంగా వివిధ భూసమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికీ వాటికి పరిష్కారం చూపలేదన్నారు. నూతన ప్రభుత్వం ధరణి సమస్యలపై స్పెషల్ డ్రయివ్ నిర్వహించినప్పటికీ పిడిసి (పాస్ బుక్ డేటా కరెక్షన్)సంబంధిత సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. దీనిపై చొరవ చూపి సత్వరమే రైతులకు విముక్తి కలగజెయ్యాలని కోరినారు. ఈ కార్యక్రమములో దళిత ఐక్య వేదిక కన్వీనర్ బట్టు రాంచంద్రయ్య, భువనగిరి మాజీ మునిసిపల్ ఛైర్మెన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇటుకల దేవేందర్, జిల్లా ఎస్‌సి ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగ శివలింగం, రిటైర్డ్ ఎంఈఓ బండారు రవివర్ధన్, నాయకులు గ్యాస్ చిన్న, శివ, పిట్టల బాలరాజ్ పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ సేవలను ఉపయోగించుకోవాలి

- సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

భవిత కేంద్రాలలో లభించే ఫిజియోథెరపీ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా సహిత విద్య సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. ఆయన బుధవారం తుర్కపల్లి, రాజాపేట, యాదగిరిగుట్ట భవిత కేంద్రాలలో జరుగుతున్న ఫిజియోథెరపీ క్యాంపులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ఆడుతూ, పాడుతూ, బాల గేయాలు పాడించి, పిల్లలను ఉత్సాహ పరిచారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పద్మా దేవి, రాణి, సంధ్యారాణి, ఫిజియథెరపీ డాక్టర్లు ప్రవీణ్ కుమార్, శ్రవంతి, గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట రద్దు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ సంబంధించిన తైబజార్ వేలంపాట రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు బుధవారం తెలిపారు. ఈ నెల 22వ తేదిన తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గతంలో తైబజార్ పట్టిన వ్యక్తి కె.శ్రీకాంత్ హై కోర్టుకు వెళ్లి తై బజార్ వేలం పాట నిర్వహించవద్దని స్టే తెచ్చుకుని కార్యాలయంలో సమర్పించారు. దింతో మున్సిపల్ కమిషనర్ తై బజార్ వేలం పాట నిర్వహణ తాత్కలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. పెట్టుబడిరాలేదని స్టే తెచ్చుకున్నారు. భువనగిరి మున్సిపాలిటీ తైబజార్ వేలం పాట 2023-24 ఆర్థిక సంవత్సరం గాను కె. శ్రీకాంత్ వేలం పాటలో రూ. 8.71లక్షలు వేలం పాటలో దక్కించుకోవడం జరిగింది. వేలం పాట నిర్వహించిన పది రోజులలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం లారీలు, డీసీఎంలకు తై బజార్‌వసూళ్లు చేయ్యొద్దని ఉత్తర్వులు కమిషనర్‌ను జారీ చేశారు. దీంతో అధికారులు లారీలు, డీసీఎంలకు తై బజార్ వసూళ్ల చేయొద్దని తెలపడంతో బంద్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు వసూళ్లు చేశారు. కానీ ప్రస్తుతం తై బజార్ వేలం పాట నేపథ్యంలో పూర్తిగా నష్టపోవడం జరిగిందని జిల్లా కేంద్రంలో ఎక్కువగా లారీలు, డీసీఎంలు వస్తాయని వాటీ ద్వారా ప్రతి రోజుల 5 వేలు వరకు వసూళ్లు అయ్యేదని ప్రస్తుతం అవి లేకపోవడంతో రూ. 2,600 మాత్రమే వస్తున్నాయని ఆదివారం సమయంలో రూ. 1,100 మాత్రమే వస్తున్నట్లు టెండర్ దారులు పేర్కొన్నారు. ప్రస్తుతం పూర్తిగా నష్టపోయినట్లు 30 శాతం డబ్బులు కుడా రాలేదని తెలిపారు. కాగా సంవత్సరం పాటు గడువు పోడిగించాలని లేదా తిరిగి డబ్బులు చెల్లించాలని కోరుతూ హైకోర్టుకు వెళ్లినట్లు తెలిపారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు పాత్ర ఉందా..

తై బజార్ వేలం పాట రద్దు చెయ్యడం కోసం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు పాత్ర ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రతి సంవత్సరం మార్చి మొదటి వారంలో వేలం పాట వేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా 29వ తేదిన నిర్వహించడం కోసం 22వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారు. ఉతర్వరుల జారీ చేసిన వెంటనే హైకోర్టు స్టే రావడం ఏమిటని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ప్రధాన అధాయ వనరులు చెప్పబడే తైబజార్ ఈ సంవత్సరం పెద్ద ఎత్తున్న ఆదాయం వచ్చే ఉండేది కాని స్టే రావడంతో ఆదాయం సమకురే అవకాశం లేదు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ భారీగా చేరికలు



నవతెలంగాణ-మోత్కూర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. ఈ సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి నివాసంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా అధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత తమపై ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని లూటీ చేశారని, రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని, పోయిన సర్కార్ మాడి చెక్కల కాడి నుండి గీక్కపోయారని అందుకే తీహార్ జైల్లో ఉన్నారని అన్నారు. మోత్కూర్‌ను సుందర పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని, జామ చెట్ల బావి నుండి కొండాపురం వరకు తప్పకుండా రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పనకబండ సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి, హమాలీ సంఘం అధ్యక్షులు కూరెళ్ళ రాములు, సీఐటీయూ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు జంగా సతీష్, దర్జీ సంఘం అధ్యక్షులు జిల్లా రవీందర్, పండ్ల బండ్ల సంఘం అధ్యక్షులు పోతరబోయిన నర్సింహా, బీఆర్ఎస్ నాయకులు మొగుళ్ల నర్సిరెడ్డి, బాలంల మధు, కళ్లెం నర్సయ్య, మన్నే మల్లయ్య, బీసురవి, కుర్మిల్ల అచ్చయ్య, వదకాల యాదగిరి, రేగోటి ఉషా రాణి, దోర్ణం సుజాత, మర్రి మల్లయ్య, కూరెల్ల వీరపెద్దులు, పల్లె బిక్షం, కూరెళ్ళ వెంకన్న, దాదా సాహెబ్, షేక్ సయ్యద్ తదితరులు సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ నాయకులు ఫైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, మర్రి జయ శ్రీ అవిశెట్టి అవిలుమల్లు, కారు పోతుల వెంకన్న, మెంట సురేష్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవిశ్వాసం నెగ్గేనా !

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై ఏప్రిల్ 1న నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాణం నెగ్గినా ? వీడేనా ! అని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు 2023 జులై 6న 11 మంది ఎంపీటీసీలు రాత పూర్వకంగా చౌటుప్పల్ అప్పటి ఆర్డీవోను బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలకు చెందిన ఎంపీటీసీలు ఫిర్యాదు చేశారు. కోరం ఉండడంతో అప్పటి ఆర్డిఓ అదే నెల 28న అవిశ్వాస తీర్మాణం పెట్టనున్నట్లు ప్రకటించారు. ఎంపీపీ కోర్టును ఆశ్రయించింది. కోర్టు స్టే వల్ల 2023 జులై 28న నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మాణం ఆగిపోయింది. బీఆర్ఎస్ నుంచి ఎంపీటీసీగా గెలుపొంది ఆ పార్టీ ఎంపీటీసీల సహకారంతో ఎంపీపీగా ఎంపికయిన గుత్తా ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మెజారిటీగా ఉన్న టీఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాసం ద్వారా బీఆర్ఎస్‌ను వీడిన ఎంపీపీని తొలగించేందుకు పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది. మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా బీఆర్ఎస్ 9, సీపీఐ(ఎం)2, సీపీఐ1, కాంగ్రెస్ 1 చొప్పున గెలుపొందారు. బీఆర్ఎస్ కు చెందిన ఎంపీపీ ఉమా కాంగ్రెస్‌లో చేరగా కాంగ్రెస్ నుండి గెలుపొందిన రాచకొండ ఎంపీటీసీ శివరాత్రి కవిత బీఆర్ఎస్‌లో చేరింది. సీపీఐ(ఎం)కు చెందిన గుజ్జ ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం ఉన్న 12 మంది ఎంపీటీసీలలో 9 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఒకటి చొప్పున ఉన్నారు. ఏప్రిల్ 1న నిర్వహించనున్న అవిశ్వాస తీర్మానానికి 1/3 సభ్యులు అంటే 9 మంది ఎంపీటీసీ లు హాజరు అవ్వాలిసి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు 9 మంది ఎంపీటీసీలు ఉన్నప్పటికీ ఒకరిద్దరు హాజరు కాకుండా ఉండే అవకాశం ఉందనే చర్చ జరుగుతుంది. సీపీఐ, సీపీఐ(ఎం) సభ్యులు తటస్థంగా ఉండొచ్చు అనే మరో చర్చ జరుగుతోంది. తనను నమ్ముకొని కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీని పదవి గండం నుంచి కాపాడలనీ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెట్టింపు పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తలుచుకుంటే సాధ్యం కానిదే లేదని కార్యకర్తలు అంటున్నారు. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎక్కువ ఉన్నప్పటికీ కాంగ్రెస్ నుంచి గెలుపొందిన చరిత్ర ఆయనకు ఉందంటున్నారు.ఎంపీపీ అవిశ్వాస తీర్మానం రోజు ఏదో చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉంది. అవిశ్వాసం గడువు దగ్గర పడుతుండడంతో ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ వేరు వేరుగా క్యాంపులు పెట్టినట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 1న తిరిగి నిర్వహించే అవిశ్వాస తీర్మాణ సమావేశంకు ఎంత మంది ఎంపీటీసీలు హజరౌతారు. ఎంత మంది గైర్హాజరు అవుతారనేది ఆసక్తిగా మారింది. దీనితో అవిశ్వాస తీర్మాణం నెగ్గేనా? వీగేనా! అనే చర్చ జోరందుకొంది.

ఫర్టిలైజర్ షాపులపై పర్యవేక్షణ ఉండాలి

- మండల సర్వసభ్య సభలో అధికారుల దృష్టికి తెచ్చిన ఎంపీటీసీలు



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలో ఉన్న ఎరువుల(ఫెర్టిలైజర్) దుకాణాలపై వ్యవసాయ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎంపీటీసీలు గొరిగి నరసింహ, వేమవరం సుదీర్ బాబు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తెచ్చారు. నాసిరకం గుళికల మందులు, రసాయన మందులు విక్రయిస్తుండడం మూలంగా ఊస తిరుగుడు అనే తెగులు పోవడంలేదని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ వైద్యురాలు గర్భిణీ స్త్రీల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని, చౌటుప్పల్‌లోని తన ఆధీనంలోని స్కానింగ్ సెంటర్‌లోనే స్కానింగ్ తెస్తే పరీక్షిస్తానని తెలుపుతూ ఇబ్బందుల గురి చేస్తున్నారని, రామన్నపేట నుండి చౌటుప్పల్ 30 కిలోమీటర్లు ఉంటుందని, నిండు గర్భిణీ స్త్రీలు ఎలా వెళ్తారని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సభలో ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ వీరన్న దృష్టికి తెచ్చారు. ఆ వైద్యురాలపై అనేక ఆరోపణలు వచ్చాయని చర్యలు నిమిత్తంపై అధికారులకు తెలియజేశామని డా.వీరన్న ఈ సందర్భంగా తెలిపారు. మండల కేంద్రంలో 8.50 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులలో విద్యుత్ స్తంభాలు, మరికొన్ని కట్టడాలు అడ్డంకిగా ఉన్నాయని వీటి మూలంగా వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు వేమవరం సుదీర్ బాబు తెచ్చారు. 15 రోజుల్లో అడ్డంకులు అన్నిటిని తొలగిస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ఇప్పుడు నిర్మిస్తున్న రోడ్డు నుండి ఇంకొక 100 మీటర్లు మాత్రమే రోడ్డు విస్తరణకు నిధులు సరిపోతాయని అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని సమృద్ధిగా వదలాలని, మిషన్ భగీరథ పైప్లైన్లు ఉన్నచోట పైప్లైన్లు ఉన్నాయని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీలు ఏనుగు పుష్పమ్మ, దోమల సతీష్ సూచించారు. పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఎంపిటిసిలు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోతి బలరాం, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాకూబ్ నాయక్, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మడూరి జ్యోతి రామచంద్రరావు, గోగు పద్మ, ఏనుగు పుష్ప, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, గాదే పారిజాత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఏప్రిల్ 1, 2న ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె. జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఏప్రిల్ ఒకటి, రెండవ తేదీలలో రెండు రోజుల పాటు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె. జెండగే తెలిపారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన పీఓ, ఏపిఓల శిక్షణ కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1, 2 తేదీలలో రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు, మధ్యాహ్నం 1:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి ఎన్నికల విధులకు హాజరు కావాలన్నారు. ఎలాంటి మినహాయింపు లేదన్నారు. ఎవరైనా విధులకు గైర్హాజరు అయితే రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ అధికారుల పాత్ర కీలకమని తెలిపారు. పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన కలిగించాలన్నారు. ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవడం, పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించడం, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓట్లపై అవగాహన, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వడం, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయడంపై రీసెర్చ్ పర్సన్స్ (అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్) తగిన శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే పిఓ, ఏపివోల నుండి పోస్టల్ బ్యాలెట్ 12, 12-ఏ ఫామ్స్ ద్వారా వివరాలు పొందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, నోడల్ అధికారులు కే.నారాయణ రెడ్డి, జయపాల్ రెడ్డి, విద్యాసాగర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, తహసీల్దారులు, జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి

- ఏఐసీసీ స్పోక్ కోఆర్డినేటర్ సుజాత పాల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అన్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను ప్రజలు ఆదరించి అభివృద్ధికి బాటలు వేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్, ఏఐసీసీ స్పోక్ కోఆర్డినేటర్ సుజాత పాల్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 6 గ్యారెంటీ పథకాల అమలుకు చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మరింత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది అన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి హామీ నెరవేర్చుతామని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు 75 వేల నుండి లక్ష మెజార్టీ వస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలని ప్రజలు గమనిస్తున్నారని, మతత్వ రాజకీయ పార్టీలను బొంద పెడతారని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి టీపీసీసీ స్పోక్స్ సంధ్యారెడ్డి, బండి సుధాకర్,ఎంపీపీ అశోక్, శ్రీశైలం, కానుగు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి, నీలం పద్మ, ఎంప ఎజాజ్, పాము అనిత ,ఐయిల లతా, జటాసిద్ధులు, బాబా, శివ , అఖిల్, మొరిగాడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ఉపాధ్యక్షునిగా శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ముద్దం శశిధర్‌రెడ్డి బీజేపీ మండల ఉపాధ్యక్షుడుగా నియమితులయ్యా. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి నియమక పత్రం అందజేశారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతు, సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేశ్ చారి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో మార్పు కోరుతూ ఎన్నికల బరిలోకి

ఆలేరుటౌన్:సమాజంలో మార్పు కోరుతూ భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా బరిలో దిగుతున్నానని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత వి.సదానంద రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ పార్టీలకు అవినీతి చేయటం, స్కాములు చేయటం, లంచాలు తీసుకోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజల శ్రమను, సంపదను దోపిడీ చేయటం ఒక అలవాటుగా మారిందని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ఆరోపించారు. ప్రజలను ప్రలోభాలకు, భ్రమలకు మభ్యపెట్టి ఎన్నికల సమయంలో గెలుపొంది అధికార దుర్వినియోగం చేయటం, ఈ రాజకీయ పార్టీల వారికి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. కావున ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పీపుల్ ప్రొటెక్షన్ పార్టీని ఆదరించి అభిమానించి గెలిపించుకుంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు, వనరులు లేదా ఉద్యోగ భద్రత తప్పనిసరిగా కల్పించగలదని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ తరఫున నేను వాగ్దానం చేస్తున్నానని హామీ ఇచ్చారు. భువనగిరి లోక్‌సభ అభ్యర్థిగా తనని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించుకోవాలని మీడియా ముఖంగా కోరుతున్నానని తెలియజేశారు.

ఎలక్ట్రికల్ షాప్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పురపాలక కేంద్రంలోని గాయత్రి ఎలక్ట్రానిక్ షాపులో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాయత్రి ఎలక్ట్రానిక్ షాప్ బంద్ చేసి సీత శేఖర్ ఇంటికి వెళ్లింది. పదన్నర గంటలకు పక్కనే ఉన్న చికెన్ షాప్ తనకు ఫోన్ చేసి మీ షాప్‌లో నుండి మంటలు వస్తున్నాయని తెలిపాడు. దీంతో వెంటనే అక్కడకు చేరుకొని స్థానికుల సాయంతో మంటలను ఆర్పారు. అయితే అప్పటికే షాప్ పూర్తిగా తగలబడిపోయింది. ఫైర్ సిబ్బంది పోలీసులు ఘటనా స్థలానికి చేరి పరిశీలించారు. సుమారు ఆరు లక్షల విలువైన సామగ్రి కాలిపోయిందని బాధితులు తెలిపారు.

జిల్లాలో వ్యాధి నిరోధక టీకా స్పెషల్ డ్రైవ్

- గాలికుంటు వ్యాధితో రైతులు అప్రమత్తంగా ఉండాలి
- 63 బృందాలు,జిల్లాలో 2.29 లక్షల జీవాలు
- కోల్డ్ స్టోరేజీలో టీకా డోస్‌ల నిలువ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



గేదెలు,తెల్లజాతి పశువులు,గొర్రెలు, మేకల యజమానులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు.మూడు నెలలలోపు,చూడి పశువులు మినహా మిగిలిన వాటన్నింటికి గ్రామాల వారీగా వెళ్లి టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఆరు నెలలకోసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ వైరస్ ఎండాకాలంలో 14 రోజుల వరకు, చలికాలంలో నాలుగువారాల వరకు జీవిస్తుంది.ఈ వ్యాధి సోకిన పశువుల నుంచి ఇతర పశువులకు గాలి ద్వారా, పశువుల పాకలో ఉపయోగించే పరికరాల ద్వారా సైతం వ్యాప్తి చెందుతుంది.వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమతో ఆర్థికంగా బలపడుతున్న రైతులు నష్టపోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తున్నాయి.జిల్లాలో ఈ నెల15వ తేదీ నుంచి ఏప్రిల్ 14 వరకు ఈ టీకాలను అందుబాటులో ఉంచి వేస్తున్నారు.జిల్లాలో ఈ టీకా కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది.జిల్లా పశుసంవర్ధక శాఖఅధికారి డాక్టర్ ఏ.కుమారస్వామి ఆధ్వర్యంలో తెల్ల,నల్ల జాతి పశువులకు (ఆవులు, గేదెలు) వైద్యులు,వైద్య సిబ్బంది కలిసి టీకాలు వేస్తున్నారు.గ్రామాల్లో ముందస్తు టాంటాం వేస్తూ రైతులను అప్రమత్తమయ్యేలా చేస్తున్నారు.మండలాల వారీగా పశువుల సంఖ్యను లెక్కవేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు.అందుకు తగ్గట్టుగా బృందాలను ఏర్పాటు చేశారు.2.29 లక్షల టీకా డోస్‌లను జిల్లాకు చేరుకోగా, కోల్డ్ స్టోరేజీలో భద్రపరిచారు.గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి చల్లదనాన్ని బట్టి ఉదయం 11గంటల వరకు పశువులకు టీకాలు వేస్తున్నారు..రైతు వద్ద ఉన్న ప్రతి పశువుకి ట్యాగు ఉండేలా చూసుకోవాలి.పశువుకి ట్యాగ్ లేకుంటే ప్రభుత్వం తరఫు నుంచి వచ్చే సదుపాయాలను రైతు పొందలేరు.

గాలికుంటు వ్యాధి లక్షణాలు..

గాలికుంటు వ్యాధి సూక్ష్మాతిసూక్ష్మ క్రిముల (వైరస్) వల్ల వస్తుంది.24 గంటల్లోగా చిక్కిపోయి అల్సర్‌కు గురవుతాయి.రెండు నుంచి ఆరురోజుల వరకు జ్వరతీవ్రత ఎక్కువగా ఉంటుంది. నోరు, పెదాలు, నాలుక, చన్నులతో పాటు కాళ్లగిట్టల మధ్య పుండ్లు వచ్చి అనతికాలంలోనే ఎప్పుడూ ముడుచుకుని పడుకుంటాయి. మేత, నీళ్లు సరిగా తీసుకోలేవు. నెమరు వేయలేవు. నోటి నుంచి సొంగ లేక నురగకారుతుండడంతో పాటు బరువు తగ్గిపోతాయి.కాళ్ల మధ్య పుండ్లు పడడంతో సరిగ్గా నడవలేవు. పాల ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా వ్యాధి నిరోధకశక్తి తగ్గి కొన్నిసార్లు పశువులు (ఎక్కువగా దూడలు) చనిపోయే అవకాశం ఉంటుంది.వ్యాధి సోకిన దూడలు 30 నుంచి 40 శాతం చనిపోతుంటాయి.మందుస్తు నివారణలో భాగంగా టీకాలు వేయించుకోవడమే ఉత్తమం. వ్యాధి సోకిన పశువుల పాలను తాగడం వలన దూడలు చనిపోతాయి.

టీకాతో వ్యాధి నివారణ..

నోరు,పెదాలు,నాలుక, చన్నులు, కాళ్ల గిట్టల వద వచ్చిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ లేదా నార్మల్ సైలెన్ నీటితో పరిశుభ్రంగా కడగాలి.కాళ్ల గిట్టల మధ్య పుండ్లను నీటితో కడిగిన తర్వాత ఆరనిచ్చి యాంటీ సెప్టిక్ లోషన్‌ను రాసి అవసరమైతే ఈగలు వాలకుండా నివారించడానికి కట్టు కట్టించాలి.రెండవసారి ఇన్ఫెక్షన్ రాకుండా ఉండడానికి యాంటిబయోటిక్స్ మందులు, పశువులలో వ్యాధినిరోధక శక్తిని పెంచడానికి బీ కాంప్లెక్స్ మందులను వాడాలి.నోరు,పెదాలు,నాలుక, కాళ్లగిట్టల వద్ద ఉన్న పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ లేదా నార్మల్‌సెలైన్ వాటర్‌తో శుభ్రం చేయాలి.

సకాలంలో టీకాలు వేయించాలి...

జీవాల యజమానులు గాలికుంటు వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయకుండా పశువైద్యశాఖ అధికారులు చెప్పిన సమయంలో తప్పనిసరిగా టీకాలు వేయించాలి.సంవత్సరంలో రెండుసార్లు టీకాలు వేయించడం వలన వ్యాధి సోకే ప్రమాదం ఉండదు.

పాటించాల్సిన జాగ్రత్తలు...

గాలికుంటు వ్యాధి సోకిన పశువులను మందలో ఉంచకుండా వేరేగా కట్టేయాలి.పశువుల పాకను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధి ఉన్న పశువులను పాకకు దూరంగా ఉంచాలి .ఎప్పటికప్పుడు నీరు చల్లి వారానికి ఒకసారి సున్నం చల్లిస్తుండాలి..జబ్బు చేసిన పశువు నుంచి తీసిన పాలను 100 డిగ్రీల సెల్సియస్ వరకు వేడి చేసుకుని తాగాలి. కుంటలలో నిల్వ ఉన్న నీటిని తాగకుండా జాగ్రత్త వహించాలి.వ్యాధి సోకి పశువు చనిపోతే దానిని గోతిలో వేసి బ్లీచింగ్‌పౌడర్ చల్లి పాతిపెట్టాలి.చల్లని తాగునీరు పశువులకు అందించడం వలన పాల దిగుబడి బాగా ఉండడంతో పాటుఆరోగ్యంగా ఉంటాయి.తద్వారా వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు.

జిల్లాలో పశువులు, సిబ్బంది సంఖ్య వివరాలు

తెల్లజాతి పశువులు 54,093,నల్లజాతి పశువులు1,89, 436,బృందాలు63,డాక్టర్లు 35,పారాసిబ్బంది70, గోపాలమిత్ర సిబ్బంది80,పశుమిత్ర సిబ్బంది 20 మంది సహకారంతో టీకా వేస్తున్నారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

డీవీఏహెచ్‌ఓ ఏ.కుమారస్వామి

పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ప్రతి రైతు వేయించాలి.వ్యాధి సోకకుండా ముందస్తుగా వేసే ఉచిత టీకాలు వేయించడంతో పాటు అప్పటికే వ్యాధితో బాధపడుతున్న వాటిని వెంటనే వెటర్నరి దవాఖానకు తీసుకెళ్లి చికిత్స మొదలుపెట్టాలి.ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు టీకా కార్యక్రమం కొనసాగుతుంది.గ్రామాల వారీగా టీకాలేసే సమయంలో ఒక్కరోజు ముందుగానే టాంటాం వేయిస్తున్నాం.

బస్టాండ్ ఆవరణలో మెగా చలివేంద్రం



నవతెలంగాణ-దేవరకొండ

వాసవి క్లబ్ మరియు వాసవి వనితా క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో మేఘ చలివేంద్రాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఆర్టీసీ ట్రాఫిక్ మేనేజర్ సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 104 ఏ రీజన్ చైర్మన్ కొండూరు శోభన్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి చలివేంద్రం బస్టాండ్ ఆవరణలో వాసవి క్లబ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా బిక్షమయ్య ,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ, జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ,డిస్టిక్ ఇన్చార్జిల్లా కుమారపు మల్లయ్య, డిస్టిక్ ప్రోగ్రాం చైర్మన్ అర్థం రమేష్ ,వాసవి క్లబ్ జోన్లు చైర్మన్ నీలా సంజీవ కుమార్ , ఆలంపల్లి పద్మ , బెల్దే మాధవి ,మంచు కంటి పద్మ, కుంచకూరి శిరీష ,అతుకూరి ఆంజనేయులు, కందే సత్యం , నీల రవికుమార్ ,గుండా రాజారావు ,ఉప్పల శ్రీనివాసులు, నీలా బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్ ,కుంచకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణా చర్యలు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో దోమల నివారణాచర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. బుధ వారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మున్సిపాలిటీలోని అనేక వార్డులలో పారిశుధ్య లోపం వలన దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయన్నారు.దీంతో ప్రజలు అంటువ్యాధులు, విషజ్వరాల పాలవుతున్నారన్నారు.దోమల నివారణకు మున్సిపల్ అధికారులు సాయంత్రం సమయంలో అన్ని వార్డులలో దోమల మందు కొట్టాల్సి ఉండగా ప్రతిరోజు దోమల నివారణ మందు కొట్టకపోవడం మూలంగా దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు. దోమల పిచికారీ యంత్రాల ద్వారా పట్టణంలో అన్ని వార్డులలో, స్లమ్ ఏరియాలో దోమల మందు కొట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు ప్రతి వార్డులో దోమల నివారణకు చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాలను రక్షించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు వార్డులో అధికారులు పర్యవేక్షణ చేసి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు కొడ్డి యల్లయ్య, రెడ్డిపల్లి లక్ష్మయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో కదం తొక్కిన కలం వీరులు

- జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదు
- ఐఎంఏ చేసిన ప్రకటనపై జర్నలిస్టుల ఆగ్రహం
- నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్‌ర్యాలీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని, అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు.జర్నలిస్టులను కించపరిచేలా సోషల్ మీడియాలో ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఈ నెల 22 న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మధుబాబు హాస్పిటల్‌పై తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు, టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని, మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో మీడియాను నల్లగొర్రెలతో పోల్చడంతో పాటు మీడియాపై తస్మాత్ జాగ్రత్త అంటూ బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.సమాజానికి ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టులను, వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా తాగుతున్నారని ఆరోపించారు. అలాంటి హాస్పిటల్‌లపై పరిశోధనాత్మక వార్తలు రాస్తుంటే రాసే వారిపై నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని,వెంటనే తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.నల్ల గొర్రెలుగా పోల్చిన ఈ జర్నలిస్టులే నల్ల సంపాదనను నల్ల రేసు కుక్కల వల్లే పసిగట్టి పరిశోధనాత్మక వార్తలు రాసి మీ అక్రమాల బండారాన్ని, బాగోతాన్ని ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. కొందరు వైద్యులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల నుండి నానా రకాలుగా ఫీజులు, టెస్టుల రూపంలో దండు కుంటున్నారని ఆరోపించారు.ఇలాంటి వార్తలను ప్రచురించిన వార్తా పత్రికలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న డాక్టర్లపై కలెక్టర్, వైద్య అధికారుల బృందం తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హాస్పిటళ్లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పలు ప్రయివేట్ హాస్పిటళ్లపై కార్యాచరణ త్వరలో ఉంటుందని హెచ్చరించారు.



'తల్లిదండ్రులను విస్మరించొద్దు'

నవతెలంగాణ-మునగాల

జన్మనిచ్చిన తల్లిదండ్రులను విస్మరించడం తగదని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని తాడువాయి గ్రామంలో సీనియర్ సిటిజన్ గ్రామకమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో తల్లిదండ్రులకు పిల్లల ప్రేమానురాగాలు కరువైతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక కుటుంబాల్లో పిల్లలు తల్లిదండ్రులకు దూరంగా వుండడం బాధకమన్నారు. వృద్ధాప్యంలో వారి ఆలనాపాలనా చూసే దిక్కే లేకుండా పోయిందన్నారు. ఉమ్మడి కుటుంబం ప్రాముఖ్యతను మరిచిపోతున్నారని చెప్పారు. తల్లిదండ్రులను పోషించడం తమ బాధ్యత కాదనే కోణంలో ఆలోచించి వృద్ధాశ్రమంలో చేర్పించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు.తల్లిదండ్రులను విస్మరిస్తే 2007 చట్టం ప్రకారం చట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కొమ్ము భిక్షమయ్య, యలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లొడంగివెంకయ్యసహాయ కార్యదర్శి జిల్లేపల్లి కోటయ్య,ఆర్గనైజింగ్‌సెక్రెటరీ కోడివీరస్వామి, కోశాధికారి వారణాసి సత్యనారాయణతో పాటు మరో ఎనిమిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పెరిక పురగిర క్షత్రియ కులస్తులు బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి ప్రత్యేకంగా మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండల క్షత్రియ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మంచాల భద్రయ్య, బెడిద కృష్ణ, బిల్ల శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, బెడిద వీరేశం, సోమసాని సురేందర్, సంధుల వెంకటేశం, మేటిశెట్టి సురేందర్, దిడ్డి నర్సింలు, చింతం వేణు, అంకతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



పవర్ లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. బుధవారం పద్మా నగర్‌లో పవర్ లూమ్ యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుపల్లి శ్రీనివాస్ కు కోరికల పత్రం అందజేసి మాట్లాడారు. పవర్లూమ్ కార్మికుల కూలి రేట్ల ఒప్పందం మార్చి 31 తో గడువు ముగుస్తున్నందున వెంటనే యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రేట్లపై 40 శాతం పెంచి ఇవ్వాలని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పని వేళలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు, కోశాధికారి గంజి నాగరాజు, ఉపాధ్యక్షులు పెండెం బుచ్చి రాములు, సహాయ కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మ నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు, జిల్లా నాయకులు నిమ్మనగోటి సైదులు, గంజి చంద్రయ్య, ఎల్గం అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సమగ్ర సస్యరక్షణపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి



పెద్ద రావులపల్లి గ్రామ క్లస్టర్ రైతు వేదికలో పంటలపై పురుగులు తెగుళ్ల జీవ నియంత్రణ పద్ధతులు విభాగం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి డాక్టర్ ఏ రామకృష్ణ బాబు యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ రామలింగంపల్లి గిరిజన రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త ఏ రామకృష్ణ బాబు మాట్లాడుతూ పంటలకు రైతులు అధికమొత్తంలో పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారని, తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. దీన్ని అధికమించడానికి సమగ్ర వ్యవసాయ పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురుగులు తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు కాండంతొలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎలా ఉపయోగించాలన్నారు. అలాగే ఏడిఏ దేవ్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి తగ్గించి వ్యవసాయ పనులు చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటను మంచి దిగుబడిని సాధించి మార్కెట్లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే అంటే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పరాన్న జీవులను, వేప నూనె, సుడోమోనాస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అలీ ఖాన్ అలాగే విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి మరియు గిరిజన రైతులు పాల్గొన్నారు.

నందికొండ చైర్‌పర్సన్‌గా అన్నపూర్ణ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా తిరుమలకొండ అన్నపూర్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాగునీటి, డ్రెయినేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆమెను కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,తిరుమలకొండ మోహన్ రావు, మంగత నాయక్,శిరీష మోహన్ నాయక్,రమేష్ జీ,కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, నాగరాజు, రమావత్ మోహన్ నాయక్,కొండ,చిన్ని,రంగ నాయక్,ఆదాసు విక్రమ్, శంకర్,జంగయ్య,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవడానికి మానసికధైర్యం కలిగి ఉండాలని టూ టౌన్ ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు.బుధవారం స్థానిక భగత్ సింగ్‌నగర్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో జిల్లా షీ టీమ్స్, పోలీసు కళాబృందం అధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని కోరారు. మహిళల, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడంతో పాటు సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీయం కార్డ్, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని పేర్కొన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ రణబోతు రవీందర్ రెడ్డి షీటీం హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్, యల్లారెడ్డి, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి, నాగార్జున, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 28 . 2024 | www.navatelangana.com

పేదలకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఫేత్ బంజారా అనాధాశ్రమం ఆధ్వర్యంలో పేదలకు బుధవారం అల్పాహారం పంపిణీ చేశారు యాచకులు అనాధలు మానసిక వికలాంగులకు పండ్లు టిఫిన్ మంచినీళ్లు అందజేశారు ఆశ్రమం నిర్వాహకులు హన్యా నాయక్ ఆధ్వర్యంలో ఈ మూడు నెలల పాటు ఉదయం సాయంత్రం వేళలో అల్పాహారం అందజేస్తున్నట్లు తెలిపారు గుడ్ ఫ్రైడే ఉపవాస దీక్షల సందర్భంగా వేసవికాలంలో పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ఉండాలని ఉద్దేశంతో అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. నిజమైన పేదలకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమాబాయి పాల్గొన్నారు.

చేనేత సెల్ మండల కన్వీనర్‌గా సత్యనారాయణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన వనం సత్యనారాయణను చౌటుప్పల్ మండల బీజేపీ చేనేత సెల్ కన్వీనర్‌గా నియమించినట్టు బీజేపీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ బుధవారం తెలిపారు. తనపై బాధ్యత వహించి నన్ను చేనేత సెల్ కన్వీనర్‌గా నానియమకానికి సహకరించిన బీజేపీ మండల జిల్లా రాష్ట్ర నాయకత్వానికి వనం సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాల కోసం రైతుల ఎదురుచూపు

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, నష్టపోతున్న రైతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



సాగర్ ఆయకట్టు ప్రాంతంలో రెండో పంటకు ఒక్క చుక్క కూడా ప్రభుత్వం సాగర్‌నీటిని విడుదల చేయకపో యినప్పటికీ రైతులు బావులు,బోర్లు, చెరువుల కింద తమకున్న భూమిలో 60 శాతం తగ్గించి నీటి వసతులకు అనుగుణంగా వరి సేద్యం చేసుకున్నారు.కొంతమంది రైతులు నీటి వసతులు లేక పూర్తిగా వదిలేశారు.ఎండలు తీవ్రం కావడంతో రైతులు సాగు చసిన పొలాలు చివరిదశలో చాలావరకు ఎండిపోయాయి.ఒక్క తడైన సాగర్ నీటిని విడుదల చేయాలని కోరినా ఫలితం లేకుండా పోయింది.కళ్ళముందే సేద్యం చేసిన పంటలు ఎండిపోతున్నప్పటికీ రైతులు ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నారు.కొద్దిపాటి వరిపొలాలలో పంటలు చేతికి వస్తున్నప్పటికీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తమకు వచ్చిన కొద్దిపాటి పంటను కూడా దళారులకు అమ్ముకొని నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయగానే తిరిగి వారి వద్దనున్న ధాన్యాన్ని రైతుల పేరుతో అధికధరలకు అమ్ముకొని లాభపడతారు కష్టం చేసి పంటలు పండించిన రైతులు మాత్రం నష్టపోతున్నారు.మార్చి నెల పూర్తిగా వస్తున్నప్పటికీ కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం పూర్తిగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఒరిగేది ఏమీ ఉండదు.ఇప్పటికే పలు రైతు సంఘాలు కొనుగోలుకేంద్రాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండాపోయింది.రబీలో వరికోతలు ప్రారంభమై 17 రోజులు కావస్తుంది.రైతుల చేతికి ధాన్యం వస్తుంది. రైతులు తమ అవసరాల నిమిత్తం రబీలో తెచ్చిన పెట్టుబడులు తిరిగి చెల్లించడం కోసం కల్లాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు.ఏప్రిల్ నెలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ కొద్దిమందికి మాత్రమే ఉపయోగంగా ఉంటుందని, మెజారిటీ రైతులకు ఉపయోగమేమీ ఉండదని రైతులంటున్నారు. వరి కోతలు ప్రారంభించిన మొదట్లో 75 కేజీల బస్తా రూ.2300 వరకు కొనుగోలు చేశారు ప్రస్తుతం వ్యాపారులు ధాన్యం ధరలు తగ్గించి బస్తా రూ.2000 వరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జాప్యం చేయకుండా ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసినట్టయితే 50 శాతం మంది రైతులకైనా మేలు జరుగుతుందని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి మద్దతు ధర బోనస్ ప్రకటించి ధాన్యం కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్, అధికారులతో చర్చించి ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అన్ని చెక్‌పోస్టుల్లోనూ తనిఖీలు ముమ్మరం



- స్ట్రాంగ్‌రూమ్‌లో సీజింగ్ నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు బాధితులకు రశీదు అందించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్‌పోస్ట్‌లలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకటరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్ఎస్‌టీ, అలాగే ఎస్ఎస్‌టీ, పోలీస్, ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు. తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర సామగ్రిని కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి తదుపరి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందచేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర వస్తులకు తప్పకుండా రసీదు అందజేయాలని తెలిపారు. బుధవారం వరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ.85.18 లక్షల రూపాయలు, 4437 లీటర్ల మద్యం విలువ రూ. 69 లక్షలతో పాటు బంగారం, ఇతర వస్తువుల విలువ రూ.23.32 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకు వాటి విలువ రూ. 177.62 లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన నగదు, బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందచేస్తే పరిశీలన తదుపరి అందచేస్తామని , మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రూ.50వేలకు మాత్రమే అనుమతి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలో ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ.50 వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్ళేందుకు అనుమతి ఉంటుందని ఎస్సై ఈటే సైదులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తారని తెలిపారు.రూ.10 లక్షలకు పైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతున్నదని తెలిపారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ చౌటుప్పల్ రూరల్



మండలంలోని కైతాపురం ఎల్లగిరి తూప్రాన్‌పేట ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బుధవారం నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో లక్కీ వారియర్స్ వర్సెస్ ఇబ్రహీం రాయల్ ఛాంపియన్స్ తలపడడం జరిగింది. లక్కీ వారియర్స్ మొదటి బహుమతిని గెలుచుకుంది. తృతీయ బహుమతి ఇబ్రహీం రాయల్ ఛాంపియన్స్ గెలుపొందారు. ఈ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండల ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మొదటి నగదు బహుమతి రూ.60 వేల నగదును అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు రిక్కల భాస్కర్ రెడ్డి తృతీయ నగదు బహుమతి రూ.30 వేల నగదును ప్రధానం చేశారు. ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడడానికి క్రీడలు ఎంతగానో దోహదం పడతాయని, శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి క్రీడలు ఎంతగానో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి నాయకులు కందగట్ల పద్మా రెడ్డి, బాలకిషన్ రెడ్డి, రిక్కల జంగారెడ్డి టోర్నమెంట్ నివాకులు మహమ్మద్ ఇబ్రహీం కందకట్ల జంగారెడ్డి రిక్కల మహేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వెల్మ రామ లింగేశ్వర్ రెడ్డి, బక్కతట్ల యాదగిరి యాదవ్, బక్కతట్ల శ్రీశైలం యాదవ్, బాలగోని లింగస్వామి, బాలగోని శివశంకర్, బాలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చింతలపాలెం



సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సైదిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల ఫోన్లు చేసి బ్యాంక్ నుండి గాని, లక్కీ డ్రా కలిసినది గానీ పోను చేసి ఓటీపీ చెప్పమని అన్నప్పుడు మీరు వారికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండా పోలీస్ వారికి తెలియచేయాలన్నారు. ఒకవేళ పొరపాటున వారికి బ్యాంక్ వివరాలు కాని, ఓటీపీ చెప్పినప్పుడు నగదు ఏమైనా పోతే వారికి వెంటనే తెలియచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిర్మాణం చేశారన్నారు.కొన్నిచోట్ల మూలమలుపు దగ్గర అప్పుడే కంకర తేలుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పనులు నాణ్యతంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గుండగోని మైసయ్య గౌడ్ వర్ధంతి

నవతెలంగాణ-చండూరు



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండెగోని మైసయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం భారత చంద్ర గార్డెన్ లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కోమటి వీరేశం, రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు , సముద్రాల వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి, నకరికంటి లింగస్వామి , బొబ్బిలి మనోహర్ రెడ్డి , చెరుపల్లి కృష్ణ , బొబ్బలి శివ, ఇరిగి ఆంజనేయులు, ముమ్మడి వెంకటా చారి, దుస్స గణేష్ , తోకల రవీందర్, కోట జానకి రాములు , రావురాల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ- భువనగిరి



త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, డివిజనల్ పంచాయతి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తు ఉండాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలన్నారు. నీటి వృధాను అరికట్టాలన్నారు. పనిచేయని చేతి పంపులు, బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, ఆర్.డబ్ల్యూ.ఎస్. సూపరింటెండెంట్ ఇంజనీరు కృష్ణయ్య, పాల్గొన్నారు.



పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోని రాగడప గ్రామానికి చెందిన పోలేపల్లి నాగయ్య సోమవారం పోలం నుండి గడ్డి కట్టలు ఇంటికి తెచ్చే క్రమం లో అతని సెల్ ఫోన్ పడిపోయింది. నాగయ్య పోలిస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా ఫోన్ లోకేషన్ ఆధారంగా బుధవారం ఉదయం రాగడప గ్రామానికి వెళ్లి ఫోన్ ఉన్న చోటును కనిపెట్టారు. ఫిర్యాదు దారునికి పోలీస్ స్టేషన్లో ఫోను అప్పగించారు. ఫోన్ను కనుగొన్నందుకు సహకరించిన కానిస్టేబుల్ ఇబ్రహీం ను ఎస్సై వీర శేఖర్ అభినందించారు.

నాణ్యతాలోపంతో రోడ్డు నిర్మాణపనులు

నవతెలంగాణ-చిలుకూరు



మండలంలోని బేతవోల్ క్రాస్ రోడ్డు నుండి కొండాపురం మాధవ గూడెం ముకుందాపురం కోదాడ విజయవాడ హైవే రోడ్డు 8 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత కొరబడిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతిపత్రాలు, ధర్నాలు చేసిన ఫలితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 లక్షల మంజూరు కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నామన్నారు. ఆనందం ఎక్కువ రోజులు గడవకముందే బీటీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేదని ఈ రోడ్డు మూన్నాళ్ళ ముచ్చటగానే మళ్లీ మొదటికి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు ఒక ఇంచు మందంగా కూడా లేదన్నారు.డామర్ తక్కువగా కంకర ఎక్కువగా కలిపినిర్మాణం చేశారని కొన్నిచోట్ల మూలమలుపు దగ్గర అప్పుడే కంకర తేలుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పనులు నాణ్యతంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సంప్రదాయ రీతిలో హోలీ వేడుకలు

నవతెలంగాణ-రాజాపేట



మండల కేంద్రంకు చెందిన బుడుమ సత్యనారాయణ పద్మ దంపతుల నివాస గృహంలో వారి మనుమడు అగస్త్యరాం మనమరాలు ఆద్యలకు ఈ వేడుక జరిపారు. బుడుమ నవీన్ దివ్యల కూతురు ఆద్యకు, బుడుమ నిశాంత్ మానసల కొడుకు అగస్త్య రామ్‌లకు ఈ సంబరాలు జరిపారు. బాబాయ్ బుడుమ యశ్వంత్‌తో పాటు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన ప్రదేశంలో చిన్నారులకు బతిస పేర్లను మెడలో వేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ రంగుల పూశారు. చిన్నారులు సైతం ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ తంతును నేరుగా చూసిన సోషల్ మీడియాలో చూసిన వారందరూ ప్రత్యేకంగా అభినందిస్తూ సాంప్రదాయంగా చిన్నారులకు హెూలీ పండుగ చేయడం అభినందనీయమని ప్రస్తుత తరం వారికి పాత పద్ధతి సాంప్రదాయాలు చూపిస్తూ తెలియజేయడం సంతోషకరమైన విషయం అన్నారు. కాగా బుడుమ సత్యనారాయణ పద్మ కుటుంబ సభ్యులు గతంలో ప్రపంచ క్రికెట్ కప్ సమయంలో ప్రత్యేక అలంకరణ, అయోధ్య శ్రీరామ నిద్ర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య నమ్మూ నాతో ఊరేగింపు, శ్రీరాముని వేషాధారణ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాత్మ గాంధీ వేషధారణ ఇలా అనేక విషయాలను గుర్తు చేస్తూ చిన్నారులను ప్రత్యేకంగా అలంకరించి ఆదర్శిలయ్యారు.

గ్రామాల్లో రక్షిత మంచి నీరు అందించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామాల్లో ప్రజలకు ఫ్లోరిన్ రహిత రక్షిత మంచి నీరు అందించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు కృషి చెయాలని మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం. శేషగిరి శర్మ గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ హలులో జరిగిన మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల గ్రామపంచాయతి కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్లోరిన్ రహిత నీరందించేందుకు గ్రామ కార్యదర్శులకు క్లోరోస్కోప్ కిట్, నీటిని క్లోరైనైజెషన్ చేసేందుకు బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లు అందజేశారు. ప్రజలు ఫ్లోరోసిస్ బారిన పడకుండా క్లోరోస్కోప్ ఉపయోగం ఎలా చేయాలో ప్రదర్శన ద్వారా తెలిపారు. సమావేశంలో అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి ఎంపిడిఓలు పి. కరుణాకర్ రావు, కృష్ణమూర్తి, శారద, ఎఇఇ మౌనిక, ఉమాలు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-నాంపల్లి

పోషణ పక్షంలో భాగంగా నాంపల్లి మండలంలోని పసున్నూర్ సెక్టార్ సుంకిశాల గ్రామంలో బుధవారం చింతపల్లి ప్రాజెక్టు అధికారిణి లావణ్యకుమారి ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లులకు పోషకాహారం ఐవైసిఎఫ్ పద్ధతులు, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, ప్లాస్టిక్ నిషేధం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం, మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, పసున్నూర్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు తల్లులు పాల్గొన్నారు.